

వీరభద్రస్వామి గుడిలో శ్రమదానం చేస్తున్న తపాలా సిబ్బంది

## బాపూజీ కలలను నెరవేరుద్దాం

కురవి, అక్టోబర్ 1: ప్రతి ఒక్కరూ స్వచ్ఛత ఉద్యమంలో పాల్గొని మహాత్మాగాంధీ కన్న కలలను నిజం చేయాలని జిల్లా తపాలా శాఖ సహాయ పర్యవేక్షకుడు లావుడ్యా సైదా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని, ఆరుబయట మలవిసర్జనకు స్వస్తి పలకాలన్నారు. కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది రవి, మహేశ్, తపాలా శాఖ ఉద్యోగులు ఎస్పీ ఎంలు జాటోత్ యాకూబ్, కోట సుధాకర్, సురేశ్, పెండ్ర రామచం దర్ పోస్ట్ మాస్టర్, వాసం అనిల్ కుమార్(సీపీసీ), జీ సుధాకర్, బీ ప్రశాంత్, బోడ వినోద్ తదితరులు పాల్గొన్నారు.


మానవహారంగా వెన్నారం గ్రామస్తులు

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

### సర్పంచ్ బోయినపల్లి వెంకన్న

డోర్నకల్, అక్టోబర్ 1 : ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ బోయినపల్లి వెంకన్న అన్నారు. ఆదివారం వెన్నారంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో శ్రమదానం చేశారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారం, ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బాధ్యతగా ప్రజలందరూ పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మీర్జా మున్వర్ అలీ, పంచాయతీ కార్యదర్శి నరేశ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ తీస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

### బయ్యారంలో..

బయ్యారం : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని జగ్గుతండాలో ర్యాలీ తీసి శ్రమదానం చేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, వైస్ ఎంపీపీ గణేశ్, ఎంపీటీసీ కుమారి, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి , ఎస్‌బీఎం అధికారి రవి, ఉప సర్పంచ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

గంగారం, అక్టోబర్ 1 : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని జడ్పీటీసీ ఈసం రమ అన్నారు. ఆదివారం చింతగూడెం జీపీ పరిధిలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు, చెత్తను స్థానికులతో కలిసి జడ్పీటీసీ తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు స్వచ్ఛందంగా శ్రమదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈసం సూర్యనారాయణ, ఆశవర్కర్లు, యువత, పెసా కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.


చెత్తను తొలగిస్తున్న జడ్పీటీసీ రమ, స్థానికులు


డోర్నకల్ : 15 వ వార్డులో శ్రమదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న


కేసముద్రం : పిచ్చి మొక్కలను తొలగిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న
- పలు గ్రామాల్లో శ్రమదానం

డోర్నకల్, అక్టోబర్ 1 : పరిశుభ్రతతోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ వీరన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కే కోటిలింగం, కౌన్సిలర్లు కాలా సురేందర్ కుమార్ జైన్, బోరగళ్ల శరత్ బాబు,కాలా మౌనికా జైన్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కేసముద్రం : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, సర్పంచ్ ఎన్నమల ప్రభాకర్, ఎంపీడీవో రవీందర్‌రావు, ఎంపీవో ప్రసాద్‌రావు, బీఆర్ఎస్ నాయకులు బీరం రామ్మోహన్‌రెడ్డి, పనికర యాకమల్లు, చందు తదితరులు పాల్గొన్నారు.


## ముస్లింల ర్యాలీ


డోర్నకల్‌లో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

డోర్నకల్, అక్టోబర్ 1 : మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఉస్మానియా మసీదు ఆధ్వర్యంలో డోర్నకల్ పట్టణంలో ముస్లింలు ఆదివారం బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ...మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

## బాధితురాలికి చేయూత

కేసముద్రం, అక్టోబర్ 1 : మండలంలోని కేసముద్రం విలేజ్‌లోని వేంశెట్టి కనకలక్ష్మి కొంత కాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధ పడుతున్నది. ఇప్పటికే రూ. 20 లక్షలు ఖర్చు చేశారు. మరో ఆరు నెలల వరకు ఎక్విప్‌మెంట్ ఆక్సిజన్ మీదనే ఉండాలని డాక్టర్లు సూచించారు. దీంతో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు ఆదేశలతో ఒక ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను క్లబ్ బాధ్యులు బాధిత కుటుంబానికి ఆదివారం అందించారు. ఈ సమావేశంలో క్లబ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, సెక్రటరీ పరంకుశం శ్రీహరి, కోశాధికారి శామకూరి నరసయ్య, ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, క్లబ్ సభ్యులు సత్యనారాయణ, సమ్మిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాసు, కుమారస్వామి కరివెందుల కృష్ణారెడ్డి, అశోక్, డాక్టర్ మోహన్ నాయక్, వీరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

## నేడు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

డోర్నకల్, అక్టోబర్ 1 : డోర్నకల్ మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు నేడు (సోమవారం) వస్తున్న ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పర్యటనను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రూ. ఒక కోటి 69 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన, డోర్నకల్ ఆర్ఎన్‌బీ బంధం చెరువు నుంచి గార్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు రూ. 6 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ బీఆర్ఎస్ నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్ కాలా సురేందర్ కుమార్ జైన్, బీఆర్ఎస్ నాయకులు కొత్త వీరన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న


పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎంపీడీవో రవీందర్

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గార్ల, అక్టోబర్ 1: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ అన్నారు. ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం, ప్రతిజ్ఞ, మానవహారం, ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు దరి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, మండల కో ఆప్షన్ ఖదీర్ బాబా, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో..


ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

ఇనుగుర్తి : పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇనుగుర్తి సర్పంచ్ దార్ల రామ్మూర్తి అన్నారు. గ్రామ కార్యదర్శి ఓలేటి శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మగాని మధుసూదన్, తమ్మడపెల్లి సుగుణ, పుర్రం భిక్షం, గోపాందాస్ ఎల్లయ్య, మంగళపల్లి వీరయ్య, లింగాడపు దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి

## పల్లెల స్వచ్ఛతయే ప్రభుత్వ లక్ష్యం

పెద్దవంగర, అక్టోబర్ 1 : పల్లెల స్వచ్ఛతయే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాల గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ తీసి మాట్లాడారు. కార్యదర్శి రాజు, కొమురెల్లి, హరీశ్, పరమేశ్, విజయ, సత్యనారాయణ, స్వాతి, ఆశవర్కర్లు శోభ, సునీత, స్వరూప పాల్గొన్నారు.